

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 ఫిబ్రవరి 2024




# డ్వాక్రా మహిళల రుణాల మాఫీని పరిశీలిస్తున్నాం



* జనసేన – తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగదు
* కష్టపడి సంపాదించిన సొమ్మునే కష్టంలో ఉన్న పదిమందికి పంచే వ్యక్తిని
* ప్రజాధనాన్ని ప్రజలకే పదిలంగా పంచే బాధ్యత తీసుకుంటాను
* ముఖ్యమంత్రి చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మాల్సిన అవసరం లేదు
* జనసేన మానవతా దృక్పథానికి అధికారం తోడయితే అద్భుతాలు జరుగుతాయి
* క్రియాశీలక సభ్యుల బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్




శతఘ్ని న్యూస్: 'జనసేన–టీడీపీ ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని ముఖ్యమంత్రి జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిగత సంపాదననే ప్రజలు కష్టాల్లో ఉంటే పంచే మనస్తత్వం ఉన్నవాడిని ప్రజలు కట్టిన పన్నులు, ప్రజాధనం ఇంకెంత ఉదారంగా అందిస్తామో ప్రజలు అర్థం చేసుకోవాల'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. జనసేన – తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పథకాలు కచ్చితంగా కొనసాగుతాయనీ.. ఒక్క పథకం కూడా ఆగదన్నారు. అవసరం అయితే పది రూపాయలు అధికంగా అందిస్తాం తప్ప, ఇప్పుడున్న ఏ పథకాన్ని నిలిపేది లేదని తెలిపారు. ఇటీవల వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యుల కుటుంబాలకు పార్టీ నుంచి బీమా సాయాన్ని బుధవారం సాయంత్రం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "తమ స్వయంశక్తితో దేశానికే ఆదర్శంగా నిలచిన డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేసి ప్రోత్సహించే విషయం కచ్చితంగా మా దృష్టిలో ఉంది. డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. రుణాల విషయంలో వారి సమస్యలు తెలుసుకున్నాం. జనసేన – టీడీపీ ప్రభుత్వంలో మాఫీ చేసే అంశాన్ని అధ్యయనం చేస్తున్నాం. రద్దు దిశగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఆపదలో ఉన్న వారికి సాయం చేయడానికి ప్రతిసారి అధికారం అవసరం లేదు. అయితే జనసేన పార్టీ చేస్తున్న మానవతాసాయానికి అధికారం తోడయితే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఆపదలో ఆదుకునే అవకాశం లభిస్తుంది.



*** మూడు నెలల బీమా రెన్యూవల్ కోసం రూ.3.5 కోట్లు**

నేను సినిమాలు చేసి నా కష్టార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తున్నాను. కష్టంలో ఉన్న జనసేన కుటుంబంలోని సభ్యులకు అండగా నిలవడం బాధ్యతగా భావిస్తాను. కేవలం ఆర్థిక సహాయం కాకుండా త్వరలోనే క్రియాశీలక సభ్యుల పిల్లలకు కూడా ప్రత్యేకంగా ఒక నిధి ఏర్పాటు చేసి వారి చదువుల కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆలోచన చేస్తున్నాం. ఆశయం కోసం పని చేసే జనసైనికులు అనుకోని ప్రమాదంలో మృతి చెందితే మొదట తల్లడిల్లిపోయేది నేనే. చాలా సార్లు వ్యక్తిగతంగా వారికి సహాయం అందించాం. అయితే దీనిని వ్యవస్థీకృతం చేసి అందరికీ బీమా కల్పించడం ద్వారా అందరికీ సాయం అందుతుందన్న ఆలోచనతో రాజకీయ పార్టీగా గుర్తింపు సాధించడం గర్వకారణంగా ఉంది. మార్చి చివరి నాటికి క్రియాశీలక సభ్యుల బీమా గడువు తీరిపోతుంది. వెంటనే అన్ని బీమాలను రెన్యూవల్ చేయాల్సి ఉంది. అయితే ఆ సమయానికి జనసైనికులు, వీర మహిళలు, క్రియాశీలక కార్యకర్తలు, వాలంటీర్లు, నాయకులు అంతా ఎన్నికల హడావుడిలో ఉంటారు. బీమా రెన్యూవల్ 3 నెలలకు పొడిగించాం. దానికి సంబంధించిన సొమ్మును నా వ్యక్తిగత సంపాదన నుంచే రూ. 3.5 కోట్లు చెల్లించాము. పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తల కోసం, వారి భద్రతకు నిరంతరం ప్రాధాన్యం ఇస్తాను. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా కష్టపడి పని చేసి పార్టీ గెలుపులో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరుతున్నాను" అన్నారు.

*** శ్రీ పవన్ కళ్యాణ్ ముందు చూపు గొప్పది: శ్రీ నాదెండ్ల మనోహర్**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "జనసేనకు 6.3 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారు. మొత్తం 226 మంది మృతి చెందిన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.10.3 కోట్ల బీమా సాయం అందించాం. 320 మందికి మెడికల్ రీ ఎంబర్స్మెంట్ సొమ్ము రూ.2 కోట్ల వరకు అందించాం. పార్టీ కోసం ఎంతో కష్టపడి అనుకోని ప్రమాదంలో మృతి చెందుతున్న క్రియాశీలక సభ్యుల కుటుంబాలను ప్రత్యక్షంగా వెళ్లి పరామర్శించి వారికి ఆపద కాలంలో అండగా నిలవడం వారికి కొండంత భరోసా నింపుతోంది. పార్టీలో సభ్యులను కుటుంబంగా భావించి ప్రతి ఒక్కరికీ బీమా ఉండాలనే ఆలోచన చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి ముందు చూపు గొప్పది. దేశంలోనే ఇలాంటి ఉన్నతమైన ఆలోచన ఏ రాజకీయ పార్టీకి రాలేదంటే అతిశయోక్తి కాదు. మార్చి 31 నాటికి బీమా గడువు అయిపోతున్న దాన్ని జూన్ వరకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మూడు నెలలు సొంత డబ్బు వెచ్చించి పొడిగించడం గొప్ప విషయం. ఇలాంటి నాయకత్వం ఉండడం జనసేన పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికీ గర్వకారణం" అన్నారు.

*** 20 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ. కోటి బీమా సాయం**



వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన జనసేన క్రియాశీల సభ్యుల కుటుంబాలకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. మొత్తం 20 మంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ.కోటి బీమా మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, క్రియా వాలంటీర్లు పాల్గొన్నారు.


వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన క్రియాశీలక సభ్యుల వివరాలు :

1. శ్రీ తుమ్మల దుర్గారావు, తెనాలి నియోజకవర్గం
2. శ్రీమతి సంకు సరోజిని, గన్నవరం నియోజకవర్గం
3. శ్రీ తోట శ్యామ్ సుందర ప్రసాద్, అవనిగడ్డ నియోజకవర్గం
4. శ్రీ పులిబండ్ల అంకమరావు, నందిగామ నియోజకవర్గం
5. శ్రీ కొరటాల సాయిప్రకాష్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం
6. శ్రీ ఎస్. ప్రభు కుమార్, విజయవాడ తూర్పు నియోజకవర్గం
7. శ్రీ తుంగల రమేష్ బాబు, విజయవాడ తూర్పు నియోజకవర్గం
8. శ్రీ తుంగల రాజ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గం
9. శ్రీ సుంకరి ఏడుకొండలు, ఎర్రగొండపాలెం నియోజకవర్గం
10. శ్రీ ఓరుగంటి దాత శేషారావు, అద్దంకి నియోజకవర్గం
11. శ్రీ చింతలపూటి చంద్రమోహన్, గిద్దలూరు నియోజకవర్గం
12. శ్రీ వల్లంశెట్టి గజేంద్రరావు, సంతనూతలపాడు నియోజకవర్గం
13. శ్రీ చమిడిశెట్టి శ్రీను, దర్శి నియోజకవర్గం
14. శ్రీ చలువాది శ్రీను, దర్శి నియోజకవర్గం
15. శ్రీ కొవ్వూరు కిరణ్, కనిగిరి నియోజకవర్గం
16. శ్రీ సంగీత కామేశ్వరరావు, కొవ్వూరు నియోజకవర్గం
17. శ్రీ గంధం దుర్గా సురేష్, ఆచంట నియోజకవర్గం
18. శ్రీ దంపన్నబోయిన మాణిక్యాలరావు, భీమవరం నియోజకవర్గం
19. శ్రీ కోన ప్రసాద్, ఉండి నియోజకవర్గం
20. శ్రీ కోలా నాగ మణికంఠ శేఖర్ సాయి తాతయ్య, నిడదవోలు









# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 ఫిబ్రవరి 2024









## బొర్రా ఆధ్వర్యంలో నిర్విఘ్నంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న రాజశ్యామల యాగం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రస్తుత పల్నాడు జిల్లాలో ఉన్న సత్తెనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీకి కంచుకోటగా ఉంది. అందుకు కారణం బొర్రా వెంకట అప్పారావు గత 2022 డిసెంబర్ లో వెంకట అప్పారావు జనసేన పార్టీని మోస్తూ అనుక్షణం పార్టీ కోసం శ్రమిస్తూ అపరిమితంగా ఖర్చు పెడుతూ పార్టీని అభివృద్ధి చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే సత్తెనపల్లి జనసేన పార్టీని అగ్రభాగాన నిలిపాడు. తన మనసులో సంకల్పించుకున్న విధంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలు, పట్టణము కలిపి పాదయాత్ర చేసుకుంటూ నకరికల్లు మండలం చేజర్ల గ్రామంలో వేంచేసియున్న స్వామి దేవాలయ ప్రాంగణంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని సంకల్పిస్తూ తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాజ శ్యామల యాగం చేయాలని తలపెట్టారు. యాగాన్ని తలపెట్టిన తలంపుగా గత మూడు నెలల క్రితం బొర్రా సత్తెనపల్లి మండలం గర్నెపూడి నుండి రెండు రోజులు పాటు పాదయాత్ర జరిగిన పెమ్మట సరైన అనుమతులు లేవన్న కారణంతో ప్రభుత్వం పాదయాత్ర సదరు విషయమై హైకోర్టులో అనుమతులు పొంది తద్వారా స్థానిక పోలీస్ వారి అనుమతితో వారం రోజులు క్రితం పాదయాత్రను పూర్తి చేయడం జరిగింది పూర్తి చేసి చివరి రోజున చేజర్ల చేరి ఈనెల 5వ తేదీ నుండి ఈ యాగాన్ని ప్రారంభించడం జరిగింది ఈ రాజశ్యామల యాగాన్ని కొనసాగిస్తున్నారు యాగం ప్రారంభమైన ఐదవ తారీఖున వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి దర్శనం చేపించి యాగాన్ని ప్రారంభించారు యాగశాలలో అత్యంత సుందరంగా తీర్చిదిద్ది ఆ హక్కులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేసి నిత్య అన్నదానాన్ని ఏర్పాటు చేస్తున్నారు మధ్యాహ్నం విరామ సమయంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు అదేవిధంగా గ్రామస్తులందరికీ ఆహ్వానం పంపి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులకి అందరికీ కూడా ఆహ్వానం పలికి ఈ యాగంలో భాగస్వాములు చేయాలని సంకల్పించారు. అనేకమంది పార్టీలకతీతంగా ఈ యాగాన్ని సందర్శించి రాజశ్యామల దేవికి కృపకి పాత్రులయ్యారు. ఈ యాగం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతుంది కాగా బొర్రా చేపట్టిన ఈ రాజశ్యామల యాగం సత్తెనపల్లిలోను, రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది సొంత పార్టీ అనే జనసేన పార్టీలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని తలపెట్టిన ఈ యాగం పట్ల హర్ష వ్యక్తం అవుతుండగా పార్టీలకు విస్మయాన్ని కలిగిస్తోంది ఏది ఏమైనాప్పటికీ రాష్ట్ర శ్రేయస్సుని రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ తమ అధినేత ముఖ్యమంత్రి కావాలని సంకల్పిస్తూ చేపట్టిన ఈ యాగం సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో వెలసిల్లాలని కోరుకుందాం ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వీర మహిళలే కాక పార్టీలకు అతీతంగా అందరూ తమ సహకారాన్ని అందిస్తున్నారు సత్తెనపల్లి నియోజకవర్గంలో నుంచే గాక ఇతర నియోజకవర్గాలు ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి కపోకేశ్వర స్వామి కృపకు అదేవిధంగా రాజ్యశ్యామల మాత కృపకు పాత్రులు అవుతున్నారు. బుధవారానికి మూడవరోజు పూర్తవుతున్నది. ఈనెల 9వ తేదీతో ఈ యాగం ముగుస్తుంది.







## ద్వారంపూడీ- పిచ్చి ప్రేలాపనలు మానుకో





శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్.అంభేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం: జనసేన, టిడిపి పార్టీలు అధికారంలోకి రావడం ఖాయం, వచ్చిన వెంటనే కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి లాంటి అవినీతి పరుల భరతం పట్టడం ఖాయమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ పితాని బాలకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పిచ్చి ప్రేలాపనలు మానాలని, మా నాయకుడు పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి గాని, సవాల్ చేసే స్థాయి గాని నీకు లేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మంత్రులను, ఎంఎల్ఏ లను డమ్మీలు చేసి నీవు దోచుకున్న చిట్టా అంతా మా దగ్గర సిద్ధంగా ఉంది, ఆ సొమ్మంతా కక్కించి ప్రజలు ముందు పెడతాం.. కాకినాడ నుంచి పోటీ చేయమని పవన్ కళ్యాణ్ కు సవాల్ చేస్తావా, నీ పై పోటీకి మా పార్టీ క్రియాశీలక కార్యకర్త చాలు.. నీకు దమ్ముంటే ముమ్మిడివరంలో నాపై మీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పోటీకి తీసుకువచ్చి నెగ్గండి చూద్దాం.. వైఎస్సార్ సీపీ నాయకులు ఓటమి భయంతో అభద్రతాభావంతో ఉండి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. మేము అధికారంలోకి రావడం ఖాయం వచ్చిన వెంటనే ఈ అవినీతి పరుల భరతం పడతామని పితాని బాలకృష్ణ హెచ్చరించారు.

## జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం: జనసేన, టీడీపీ కలిసి నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం వజ్రకరూర్ మండలం, జె రామాపురం, వెంకటంపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గారితో పాటు పాల్గొన్న జనసేన పార్టీ మండల కన్వీనర్ అచ్చనాల కేశవ్, ఉపాధ్యక్షుడు హరిశంకర్ నాయక్, మండల కార్యదర్శి సూర్య నాయక్, వీ పీ సీ తాండ నాయకులు సీన నాయక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బొర్రాకు ఎమ్మెల్యే టిక్కెట్టు రావాలని ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో నియోజకవర్గంలో బొర్రా వెంకట అప్పారావు జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ రావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా కావాలని, జనసేన తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాలని, నియోజకవర్గ ప్రజలు అందరూ కూడా ఆనందంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని నకరికల్లు మండలం చేజర్ల గ్రామంలోని కపోతేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రార్థించిన సత్తెనపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు.

## కనిగిరిలో జనసేన బలోపేతం దిశగా అడుగులు వేస్తున్న వరికూటి




శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు కనిగిరి మండల అధ్యక్షులు ఇండ్ల రమేష్ కనిగిరి పట్టణ నాయకుడు మాచర్ల అంజి నాయుడు ఉమ్మడి ప్రకాశం జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దొరస్వామి నాయుడు, బాల కేశవ, కె.చరణ్ బడుగులేరు మరియు గానుగపెంట మరియు తుమ్మగుంట గ్రామాలకు వెళ్లి అక్కడ సమస్యలు తెలుసుకొని అక్కడ కార్యకర్తలతో జనసైనికులతో కలిసి పార్టీ బలోపేతం గురించి చర్చించారు. జనసైనికులు అభిషేక్ జాను మార్కో ఎస్కే రసూల్ నవీను ఈర్ల వీరాంజనేయులు శివ వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 08 ఫిబ్రవరి 2024





## జనసేన గెలుపు ఖాయం: డాక్టర్ కందుల



శతఘ్ని న్యూస్: విశాఖ, వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ దక్షిణ నియోజకవర్గం నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. బుధవారం ఆయన దక్షిణ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం అల్లిపురం కార్యాలయంలో నవ వధువు భవానికి బంగారు తాళిబొట్టు, పట్టుబట్టలు అందజేశారు. అదేవిధంగా నిరుపేద మహిళలకు రైస్ బ్యాగ్ తో పాటు నిత్యవసర సరుకులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధికార వైసిపి ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని దుమ్మెత్తి పోసారు. ప్రభుత్వం చేసే తప్పులను ఎవరైనా నిలదీసి ప్రశ్నిస్తే ఆర్పే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితులను ఏర్పడేలా చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజల తమ ఓటుతో వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. జనసేన-టిడిపి కూటమి రాబోయే ఎన్నికలలో అన్ని నియోజకవర్గం మెజార్టీ సీట్లు సాధించి అధికారం చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, వరద శ్రీను, మోహన్, సత్యనారాయణ, గాజుల శ్రీను, బద్రి (సతీష్) శ్రీదేవి, గునుపూరు లక్ష్మి, బొద్దా లక్ష్మి, లలిత, దేవి, హేమ, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.







## కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభం



శతఘ్ని న్యూస్: భీమవరం, యూ.ఎస్ ఎన్నారై వారి ఆత్మీయ సేవా సంస్థ వారి సహకారంతో చేగొండి హరి రామ జోగయ్య ఆశీస్సులతో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో మండలంలోని తుందుర్రు, గొల్లవాణితిప్ప గ్రామాల్లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను బుధవారం జనసేన పార్టీ ప్రోటోకాల్ చైర్మన్ మరియు కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లినీడి తిరుమల రావు(బాబీ) చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబీ గారు మాట్లాడుతూ యూ.ఎస్ ఎన్నారై వారు ఆత్మీయ సేవా సంస్థ ద్వారా 2 తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అని మరి ముఖ్యంగా మహిళ సాధికారత కోసం ఎంత గానో కృషి చేస్తున్నారు అని అన్నారు. దానిలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో మొదటి విడతగా తుందుర్రు, గొల్లవాణితిప్ప గ్రామాల్లో 50 చొప్పున వంద కుట్టు మిషన్లు శిక్షణ కాలం పూర్తి అయిన అనంతరం అందిస్తారు అని అన్నారు. త్వరలో భీమవరంలో బ్యూటీషియన్, కంప్యూటర్ కోర్స్ ఉచిత శిక్షణ ప్రారంభిస్తారు అని చెప్పారు. విదేశాల్లో ఉంటూ కూడా స్వదేశం మీద ప్రేమతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారై ఆత్మీయ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆరేటి వాసు, తాతపూడి రాంబాబు, సర్పంచ్ తిరుమల యామిని కృష్ణ, కె.ఎస్.ఎస్ పి.ఆర్.ఓ అంబటి విజయ్, కొట్టు సురేష్(మమ్మీ), కోయ సూరయ్య గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ కావాలి: తోట ఓబులేసు

శతఘ్ని న్యూస్: శింగనమల, దాదాపు పది లక్షలకు పైగా టెట్ క్వాలిఫై అయిన నిరుద్యోగులు ఉండి డీఎస్సీ కోసం వెయిట్ చేస్తూ, ప్రస్తుతం 35వేల పోస్టులు ఖాళీగా ఉండి కూడా కేవలం 6100 పోస్టులు మాత్రమే ప్రకటించడం చాలా బాధాకరం. నిరుద్యోగులను కేవలం ఓటర్లుగా మాత్రమే వాడుకున్న ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఏనాడు వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఎద్యుకేషన్ కంప్లీట్ చేసుకున్న నిరుద్యోగులు అందరూ వయసు మీద పడుతున్నా ఇంకా తల్లిదండ్రుల మీద ఆధారపడుతూ బ్రతకలేక కూలిపని చేసుకుని బ్రతుకుతున్నారు. రాబోయే రోజుల్లో జనసేన – తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపుతుందని, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిపాలన ఉంటుందని శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు తెలియజేశారు.




## కడిమెళ్ల శ్రీనివాస రాజుకి జన్మది శుభాకాంక్షలు తెలిపిన యల్లటూరు శ్రీనివాస రాజు




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) లో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కడిమెళ్ల శ్రీనివాస రాజు జన్మదినం సందర్భంగా రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు ఆద్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కటారు బాబు, పివిఆర్ కుమార్, నారదాసు రామచంద్ర, శంకర్ రాజు, రాజా ఆచారి, రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 ఫిబ్రవరి 2024


## కరోనా వైరస్ కంటే వైసీపీ ప్రమాదకరం



★ జనసేన– తెలుగుదేశం గెలుపే దీనికి వ్యాక్సినేషన్

★ వైసీపీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

★ ఫ్యాను పార్టీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

★ పాయకరావుపేట కార్యకర్తల సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: కరోనా వైరస్ కంటే వైసీపీ ప్రమాదకరం అనే స్థితికి రాష్ట్ర ప్రజలు వచ్చారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు దాటుతున్నా గ్రామాల్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, సాగు, తాగునీరు, డ్రైనేజ్ సదుపాయం కల్పించలేకపోయారన్నారు. నిరంకుశత్వంతో రెచ్చిపోతున్న వైసీపీ వైరస్ కు జనసేన–తెలుగుదేశం విజయమే వ్యాక్సినేషన్ అన్నారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే పొత్తులో భాగంగా ఎవరికి ఏ స్థానం దక్కినా కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం పాయకరావుపేటలో శ్రీ నాగబాబు గారు పర్యటించారు. స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ “వైసీపీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్లిపోయింది. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయి జగన్ సర్కార్ ను ఇంటికి పంపిద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

★ గురజాడ పుట్టిన నేలలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయలేకపోయారు

మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు గారికి జన్మనిచ్చిన పాయకరావుపేట నియోజకవర్గంలో దశాబ్దాలుగా డిగ్రీ కాలేజ్ నిర్మాణం కలగా మిగిలిపోయింది. విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఎన్నిసార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వాలు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో లక్షలాది మంది మత్స్యకారులు రాష్ట్రాన్ని వదిలి పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు. మత్స్యకారుల జీవితాలను ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. నేవల్ ఆల్టర్నేటివ్ ఆపరేషనల్ బేస్ (ఎన్ఏఓబీ) నిర్మాణానికి మత్స్యకారుల నుంచి భూమిని సేకరించిన ప్రభుత్వం... వారికి తగిన నష్టపరిహారంతోపాటు వేరొక ప్రాంతంలో భూమి, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు మాట నిలబెట్టుకోలేకపోయింది. కనీసం ఆ ప్రాంతంలో వేటకు వెళ్లడానికి కూడా లేకుండా ఆంక్షలు విధించింది. హెటిరో, డెక్కన్ ఫార్మా కంపెనీల కాలుష్యం వల్ల సముద్ర జలాలు కలుషితమై మత్స్య సంపద తీవ్రంగా నష్టపోతోంది. స్థానిక పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం వల్ల భూగర్భ జలాలు కలుషితమై పశువులు మృత్యువాతపడటంతో యాదవులు తీవ్రంగా నష్టపోతున్నారు” అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి శ్రీ సుందరపు వెంకట సతీష్, విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు, పార్టీ నాయకులు శ్రీ గెడ్డం బుజ్జి, శ్రీమతి లక్ష్మి శివకుమారి, శ్రీ బోడపాటి శివదత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పాండ్రాకలో జనసేన పార్టీ గ్రామసభ

శతఘ్ని న్యూస్: పెడన, కృత్తివెన్ను మండలం, చిన్న పాండ్రాక గ్రామంలో జనసేన పార్టీ గ్రామస్తుల సహకారంతో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ప్రతి గ్రామంలో ప్రజలను సమయుక్తపరిచి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పెడన నియోజకవర్గ జనసేన నాయకులు ముందడుగు వేస్తున్నారు. చిన్న పాండ్రాక గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ నాలుగున్నర సంవత్సరాల వైసిపి పరిపాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడన జనసేన నాయకులు ఎస్ వి బాబు, కృష్ణా జిల్లా కార్యదర్శి కూనసాని నాగబాబు, గొట్రు రవికిరణ్, పయ్యావుల నాగాంజనేయులు, చీరల నవీన్ కృష్ణ, ఎంట్రపాటి నాగబాబు, సురేష్, తిరుమని నరసింహస్వామి, ముదినేని రామకృష్ణ, గ్రామ అధ్యక్షులు జన్యావుల నాగబాబు, ఉపాధ్యక్షులు పెద్ది సుబ్బారావు, జంపాల సాయి ప్రసాద్, వాలిశెట్టి రామూర్తినాయుడు, పుప్పాల శ్రీనివాసరావు, లంకపల్లి నాగరాజు, పులి మహేష్, లోకం సాయి, సోదబాత్తుల నాగప్రాబకారావు, ముత్యాల అశోక్ కుమార్, రాయపురెడ్డి గాంధీ, దుషణపూడి అర్జునరావు, ముత్యాల తాతయ, మొటేపల్లి వెంకటేష్, కొణతం వాసు, పయ్యావుల బాలబాలాజీ, ముత్యాలసత్యనారాయణ, కూనపరెడ్డి మధుసూదనరావు, పుప్పాల నాగార్జున, కొనతాం రతయ్య, దాసరి లాజర్, పడవల కృష్ణ (పండు) మర్రివాడ వినోద్, పడవల సుబ్బారావు పడవల నవీన్, కూనబత్తుల అయ్యప్ప, పులి శేఖర్, కూనపురెడ్డి మహేష్ పెద్ద ఎత్తున జనసైనికులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రాణ త్యాగం చేసిన జవాన్ల కోసం నేను సైతం అంటూ కీర్తి నాయుడు సైకిల్ యాత్ర



శతఘ్ని న్యూస్: కొండపి, 14 ఫిబ్రవరి వీరజవాన్ల దినోత్సవం సందర్భంగా, అమరవీరుల జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ ఒంగోలు నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర ప్రారంభించిన కీర్తి నాయుడుకి కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, జరుగుమల్లి మండలం అధ్యక్షులు గూడా శశిభూషణ్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, టంగుటూరు మండల నాయకులు లింగంగుంట చంద్రవాస్, పొన్నలూరు మండల నాయకులు కర్ణ తిరుమలరెడ్డి స్వాగతం పలికి, సైకిల్ యాత్రకు సరిపడా వసతులు ఏర్పాటు చేశారు. అతని జీవిత ఆశయం లక్ష్యం అయినటువంటి ఎవరెస్టు శిఖరాన్ని త్వరలో అధిరోహించి విజయం సాధించటానికి జనసేన పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు. కీర్తి నాయుడుకి స్వాగతం పలికిన వారిలో గుంటుపల్లి శ్రీను, కిరణ్ బాబు, షేక్ కాజాహుస్సేన్, కాసుల శ్రీను, రాజా, ప్రవీణ్, మోహన్, కోటి మరికొంతమంది జనసైనికులు పాల్గొన్నారు.

## సమస్య ఎక్కడుంటే జనసేన పార్టీ అక్కడ ఉంటుంది: వాసగిరి మణికంఠ




శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠని గుంతకల్ పట్టణం, వాల్మీకి నగర్ కు చెందిన పలువురు యువకులు, కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీకి చెందినటువంటి శివాలయం పునరుద్ధరణకు మరియు అక్కడ ఏర్పాటు చేయాల్సినటువంటి వీధి దీపాల యొక్క సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. గతంలో కూడా మా కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా సమస్యగా ఉన్నటువంటి కరెంటు సర్వీస్ వైర్లను సంబంధిత అధికారులకు తెలియజేసి మార్పించారు. ఆ నమ్మకంతోనే ఈ సమస్య కూడా తీరుస్తారని మీ దగ్గరకు వచ్చాము అని కాలనీవాసుల విన్నవించగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ సమస్య ఎక్కడుంటే జనసేన పార్టీ అక్కడ ఉంటుందని త్వరలోనే కాలనీ సందర్శించి, తక్షణం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని వారు స్పందించని పక్షాన నా సొంత నిధులైన ఖర్చుపెట్టి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆ కాలనీవాసులు గతంలో మణికంఠ చేసిన మంచిని గుర్తు పెట్టుకొని కృతజ్ఞతగా ఘనంగా సత్కరించారు.

## ఇంటింటికి గాజు గ్లాస్ పంపిణీ



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు బండ్రెడ్డి చందు ఆధ్వర్యంలో గుంటూరు 12 డివిజన్ లో జనసేన ఎన్నికల సింబల్ అయిన గాజు గ్లాసులు ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు బండ్రెడ్డి చందు మాట్లాడుతూ గుంటూరు 12వ డివిజన్ లో జనసేన ఎన్నికల సింబల్ అయిన గాజు గ్లాస్ గుర్తును ప్రతి ఒక్కరికి చేరేలా ఇంటింటికి గాజు గ్లాస్ పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో జనసేన–టిడిపి అభ్యర్థిని గెలిపించి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని జనసేన పార్టీ సిద్ధాంతాలను, అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలను ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆహ్వానించాలని అందుకు రాష్ట్ర ప్రజలందరూ ఎన్నికల కోసం సంసిద్ధమయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 12 డివిజన్ అధ్యక్షుడు కొణిదెల దుర్గాప్రసాద్, చైతన్య, సెక్రెటరీ గుంటూరు శివ సుందర్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉదయ్ కుమార్, అంజన్, కోటి, శశి, అభి, లక్కీ, మహేష్, దేవా, మోపిదేవి నాగరాజు, హరి పలువురు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 08 ఫిబ్రవరి 2024




# తాడేపల్లిగూడెం జనసేన పార్టీలో భారీచేరికలు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: సుంకర యేసు కుమార్ ఆధ్వర్యంలో బొలిశెట్టి శ్రీనివాస్ మరియు తోట గోపి సమక్షంలో పరిమెళ్ళ గ్రామం నుండి వైఎస్ఆర్ సిపి గ్రామ అధ్యక్షుడు కడియం రాంబాబు మరియు గ్రామ 10వ వార్డు మెంబర్ ఆకివీటి ముసలయ్య, మాజీ వార్డ్ మెంబర్లు తోట సత్యనారాయణ, జల్లి పెద్దిరాజు మరియు హరిజన పేట అంబేద్కర్ యూత్ నుండి 30 మంది యువకులు మరియు గ్రామంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ నుండి 100 మంది కార్యకర్తలు వైఎస్ఆర్ సీపీ పార్టీ నుండి జనసేన పార్టీలో బొలిశెట్టి శ్రీనివాస్ గారి సేవా కార్యక్రమాలు జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొలిసెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పరిమెళ్ళ గ్రామం స్వచ్ఛమైన పల్లెటూరు ఈ పల్లెటూరిని సరైన త్రాగునీరు లేక డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక అనారోగ్యానికి పరిమెళ్ల గ్రామ ప్రజలు గురవుతున్నారు. త్రాగునీరు సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడం మానేసి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సిద్ధం అనే కార్యక్రమాన్ని చేస్తున్నారు. మీరు దేనికి సిద్ధమని అని నేను అడుగుతున్నాను, ఈ నియోజక వర్గంలో సరైన రహదారి వేయలేదని మీరు సిద్ధమా ఈ నియోజకవర్గంలో త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థ సరిచేయని మీరు దేనికి సిద్ధమనీ అడుగుతున్నా, తాడేపల్లిగూడెంలో ఒక ఇల్లు కట్టాలంటే మీరు కమిషన్ తీసుకున్నందుకు సిద్ధమా ఒక షాపింగ్ మాల్ ఓపెన్ చేయాలంటే దానికి కమిషన్ తీసుకుంటున్నందుకు సిద్ధమా సిద్ధం అనే మాట మీ నోట రావడానికి మీకు సిగ్గుండాలి అని అడుగుతున్నాను. మీరు సిద్ధం కాదు రాష్ట్ర ప్రజలు వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని ఉపముఖ్యమంత్రి కమీషన్ను కొట్టు సత్యనారాయణ ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను, ప్రజల సమస్యలు గాలికి వదిలేసి ఇసుక అమ్ముకుంటున్నారు, మట్టి అమ్ముకుంటున్నారు. లిక్కర్ అమ్ముకుంటున్నారు, ఇవి చాలక చెత్త పన్ను కేటాక్స్ విధించి ప్రజలను నాశనం చేస్తున్నారు. మీరు ఎన్ని సభలకు సిద్ధమైన ప్రజలు మాత్రం మిమ్మల్ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాననీ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## మన యువత కోసం మన భరత్



శతఘ్ని న్యూస్: యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కర్నూలుకు పరిశ్రమలు తీసుకు వస్తాం అని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి పెడతామని, యువతకు నిరంతరం ఉద్యోగాల కల్పన కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తాం అని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పై ప్రత్యేక దృష్టి పెడతాం అని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎండి హర్షద్ కర్నూల్ జనసేన కోఆర్డినేటర్, కోనేటి వెంకటేశ్వర్లు రాయలసీమ విద్యార్థి అధ్యక్షులు, పవన్ కుమార్ జనసేన ప్రోగ్రాం కన్వీనర్ రాయలసీమ 2, అదేవిధంగా స్టడీ సర్కిల్ ఫౌండర్ గోవింద్ ఆర్ఎస్ఎస్ అకాడమీ, పౌండరు విజయ్ పవన్ కళ్యాణ్ అభిమాన అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ వీర మహిళ అనిత శ్రీ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు కొణిదెల శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె రబ్బాని, శ్రీకాంత్, విజయ్ యాదవ్, అలిశెట్టి కిరణ్ కుమార్, మధు, కుమ్మరి మధు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో జాబ్ మేళా




శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో మల్కిపురంలో బుధవారం జరిగిన ముతూట్ ఫైనాన్స్ వారి జాబ్ మేళాకు రాజోలు పరిసర ప్రాంత నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన లభించింది. సుమారు 110 మంది హాజరవగా విశిష్ట ప్రతిభ కనపరచిన 10 మందిని ముతూట్ కంపెనీ వారు ఎంపిక చేసుకోవడం జరిగింది. అలాగే తమ ఆహ్వానం మేరకు మల్కిపురంలో జాబ్ మేళా నిర్వహించిన ముతూట్ సంస్థ ప్రతినిధులకు మరియు స్థల సహకారం అందించిన గుబ్బల రవికిరణ్ కి రాజోలు జనసేన ఐటీ విభాగం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవ సందీప్, చింతక్రింద శ్రీనివాస్, బొలిశెట్టి కృష్ణ, మేడిపల్లి సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రగతికి బడ్జెట్ లో ఏమాత్రం తావివ్వని వైకాపా ప్రభుత్వం: పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: అనంతపురం, బుధవారం జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 24వ రోజు అనంతపురం రూరల్ పంచాయతి బైరవనగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమయ్యి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అష్టకష్టాల్లో ఉంటే ఎన్నికల ముందు ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు, ప్రజలు భావించారని, కానీ వారు నిరాశపడేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డొల్లతనంగా ఎన్నికలే లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించారు తప్ప రాష్ట్ర గతి,ప్రగతిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆమె మండిపడ్డారు. స్పష్టమైన అభివృద్ధి నమూనాను ఆవిష్కరిస్తారని ఆశించిన వారికి బడ్జెట్ నిరుత్సాహపరిచిందని దుయ్యబట్టారు. రెవెన్యూ రాబడులకంటే రెవెన్యూ వ్యయం ఎక్కువగా చూపిన ఈ బడ్జెట్ లో ధరలు మరింతపెరిగి మధ్యతరగతి ప్రజల వినియోగంపై మరింత భారం పడే అవకాశముందని అప్పులు తెచ్చి నడిపే పథకాలు తప్ప ఆదాయ సృష్టి జరిగే మార్గం చూపలేదని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్లో కీలకమైన అన్ని రంగాలను తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఇది రాష్ట్ర బడ్జెట్ కాదని జగన్ రెడ్డి వ్యక్తిగత బడ్జెట్ అని ఆమె విమర్శించారు. వీటితో పాటు ఇక్కడ స్థానికంగా మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని రాష్ట్ర గతిని మార్చి ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలంటే జనసేన-టీడీపీ పార్టీలకు ప్రజలు ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.




## జనసేన అధ్వర్యంలో తహసిల్దార్ కు అభినందనలు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం: విఅర్ పురం పిబ్రవరి 7న నూతనంగా బిఆర్ పురం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ మౌలానా పాజిల్ ను బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో జనసేన మండల అధ్యక్షులు మలకాల సాయికృష్ణ మండల కమిటీనాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ మౌలానా ఫాజిల్ మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో మూడు నెలల పాటు ఎలక్షన్ కమిషన్ బదిలీల్లో భాగంగా ఇక్కడ నియమించడం జరిగిందని అన్నారు. తమ పరిధిలోఅయ్యే ప్రతి అర్జిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు అనంతరం జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించింది పూల బుకే ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాసరెడ్డి బాగులప్రమీల నాయకులు కెచ్చెల పోసిరెడ్డి బాగుల అంజన్,రావు పెట్టా నాగేంద్రబాబు, సాగర్ రేవు దుర్గా ప్రసాద్, కోట్ల రాజారెడ్డికే సాయిబాబు, పరంకుశం మణికంఠ, మిడియం దుర్గా ప్రసాద్, కుక్కునూరు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ




శతఘ్ని న్యూస్: పుంగనూరు పట్టణం హైస్కూల్ రోడ్డు, పాత ఎమ్మార్వో ఆఫీసు కూడలి, రాతిమసీదు వీధి, బ్రహ్మణవీధి ఏవిరావు వీధి, బజారువీధి నందు నేడు ఇంటింటికి మీ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ చల్లా రామచంద్రా రెడ్డి జనసేన పార్టీ ఇంచార్జి చిన్నా రాయల్. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున చల్లా రామచంద్రా రెడ్డికి పూలమాలలతో సన్మానించి బాణసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు చల్లా రామచంద్రా రెడ్డిని చూడగానే ఆప్యాయంగా పలకరించారు మీ విజయం తథ్యం అని తెలియచేశారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రా రెడ్డి తెలుగుదేశం పార్టీ “మినీ మ్యానిఫెస్టో” కరపత్రాన్ని ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు ఇస్తూ తెలుగుదేశం-జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన తక్షణమే పేద ప్రజల ఏ విధముగా లబ్ది చేకూరుతుందో తెలియచేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 ఫిబ్రవరి 2024


## 56 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, రేణిగుంట పట్టణంలో మిరియాల సాహెబ్ వీదిలో బుధవారం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించడంజరిగింది. పట్టణంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఏ ప్రభుత్వ కార్యాలయంలోని లంచం లేనిదే ఒక్క పని చెయ్యడం లేదు, ఆఖరికి సంఘ మిత్ర లోన్లలో సైతం లంచాలు అని మహిళలు తెలిపారు, నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు, డ్రైనేజ్ కాలువలు అస్సలు శుభ్రం చెయ్యడం లేదని తెలిపారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, ఉపాధ్యక్షులు వాకాటి బాలాజీ, నాయకులు లోకేష్, శంకర్, అనురాధ, భాస్కర్ బాబు, జయలలిత, గోవర్ధన్, శ్రీనివాసులు, చిన్న మురళి, బసవ పున్నయ్య, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, హేమంత్ గౌడ్, రాజేష్, సురేష్, జనసైనికులు టి.మణికంఠ, జి.కుమార్, సి.కిషోర్, జి.ధనుష్, జి.సంతోష్, సి.ప్రణీత్ పాల్గొన్నారు.

## జనసేన శ్రేణుల ఆత్మీయ సమ్మేళనమునకు తరలిరండి



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గం: ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం జరుగబోయే కార్యకర్తలు జనసేన శ్రేణుల ఆత్మీయ సమ్మేళనమునకు భారీగా తరలిరావాలని రెడ్డి అప్పల నాయుడు పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ ప్రజలకు జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు జనసైనికులకు పవన్ కళ్యాణ్ గారి అభిమానులకు, మెగా ఫ్యామిలీ అభిమానులకు అందరికీ ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఏలూరు జనసేన పార్టీ కార్యాలయం పక్కనున్నటువంటి స్థలంలో జనసేన శ్రేణుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు పార్టీ కోసం పనిచేయడానికి సమయం లేనటువంటి సోదరులు, సోదరీమణులు అందరూ ఎన్నికలు దగ్గర పడుతుండడం వలన మీరందరూ కూడా మీ విలువైన సమయాన్ని కొంత వెచ్చించి పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న పోరాటంలో, ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి మీరందరూ కూడా సహకరించి రావలసిందిగా ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నుండి ఆహ్వానం పలుకుతున్నాము.. ఈ ఆత్మీయ సమావేశానికి తప్పనిసరిగా అందరూ పాల్గొని రాబోయే రోజుల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేయడం కోసం కావలసిన ఆలోచన ప్రణాళికను రచించడం కోసం వ్యూహాత్మకంగా ఈ రోజున ఉన్న అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే దిశగా మనందరం కూడా పనిచేయాలని, ఈ కార్యక్రమానికి యువతీ యువకులు పెద్దలు మేధావి వర్గాలు అందరూ కూడా భారీ సంఖ్యలో హాజరు కావల్సిందిగా కోరుచున్నాము.

## గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలి: బండి శేఖర్



శతఘ్ని న్యూస్: గుంతకల్, బుధవారం గుంతకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధిలో వివిధ రాజకీయ పార్టీల పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ సభ అధ్యక్షత వహించగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు ఆనంద్ బిజెపి నాయకులు గుర్రం సూర్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు, దేవేంద్రప్ప జనసేన నాయకులు బండి శేఖర్, సిపిఐ నాయకులు ప్రసాద్, సిపిఎం నాయకులు చౌక్కా సునీల్, సిపిఐ నాయకులు వీరభద్ర స్వామి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మహమ్మద్ గౌస్, జాతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఆలం నవాజ్ మెహ్మా, రిటైర్డ్ ఉద్యోగి రామాంజనేయులు, భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షురాలు జింకల సరస్వతి, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ స్టెప్ సంస్థ అధ్యక్షులు పాండురంగ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు బండి శేఖర్ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలి అంటే విద్య, మరియు విద్యకు తగిన ఉపాధి, ఉచిత వైద్యం, ప్రతి ఎకరాకు సాగునీరు, వ్యవసాయానికి ఉపాధిపని అనుసంధానంతో పాటు మౌళిక వసతుల కోసం అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలని గుంతకల్ స్పిన్నింగ్ మిల్ మూతపడడంతో గుంతకల్లులో ఉపాధి దొరక్క హైదరాబాద్ బెంగళూరు ముంబై లాంటి ప్రాంతాలకు వలస వెళ్తున్నారని వాళ్లకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించలిసిన బాధ్యత ప్రభుత్వాలపైన ఎంతైనా ఉందని ముఖ్యంగా గుంతకల్ నియోజకవర్గంలో ఉన్న పామిడిలో టెక్స్ టైల్స్ ప్రారంభించాలనీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించే రైతుల అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు గుంతకల్ అభివృద్ధిని ఆకాంక్షించేవారు పార్టీలకతీతంగా కేవలం అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయాలి అన్నారు.

## గిద్దలూరు సీటు జనసేనకే కేటాయించాలి!



శతఘ్ని న్యూస్: గిద్దలూరు: ప్రకాశం జిల్లాలో, అత్యధిక కాపు సామాజిక వర్గాన్ని కలిగిన, గిద్దలూరు నియోజకవర్గానికి, జనసేన టికెట్ కేటాయించాలని, కంభంలోనీ, ఓ ఫంక్షన్ హాల్ నందు, బుధవారం జరిగిన కంభం బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల కాపు నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మూడు మండలాల అధ్యక్షులు, కాసుల పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం, జనసేనకు చెందినటువంటి నేతలు పాల్గొన్న, ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, కాపులకు రాజ్యాధికారం కావాలంటే, ప్రస్తుతం జరగనున్న ఎన్నికలే కీలకమని, కచ్చితంగా కాపులు, జనసేన–తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థులను, ప్రతి చోటా గెలిపించుకున్నప్పుడే, రాబోయే రోజుల్లో, కాపుల చిరకాల కల, సాకారం అవుతుందన్నారు. 2009లో పిఆర్పి అభ్యర్థిని గెలిపించుకున్న ఘనత గిద్దలూరు నియోజకవర్గానికి ఉందని, రాబోయే ఎన్నికల్లో జనసేన అభ్యర్థికి టికెట్ ను కేటాయించాలని వక్తలు పేర్కొన్నారు. పొత్తులో భాగంగా గిద్దలూరు టికెట్టు అధికారిక ప్రకటన వెలువడేంతవరకు కాపులు, ఏ రాజకీయ పార్టీ కండువాలు కప్పుకోవాల్సిన అవసరం లేదని, అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతనే, అందరం మరోసారి సమావేశమై, సమిష్టిగా నిర్ణయం గైకొందామని తీర్మానించారు. ఈ సమావేశంలో అర్ధవీడు మండల అధ్యక్షుడు మేడూరి వెంకట్రావు, పెద్ద కందుకూరు ఎంపీటీసీ, పోలు అనంతరావు, అయ్యవారిపల్లి సర్పంచ్ మురళి, తురిమెళ్ళ మాజీ సర్పంచ్ నారి శెట్టి వీరమ్మ, అయ్యవారిపల్లె మాజీ సర్పంచ్ శేషయ్య, జేబీ కృష్ణాపురం మాజీ సర్పంచ్ శెట్లెం రామకోటయ్య, తెలుగుదేశం పార్టీ కంభం మండల అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసులు, కాపు పెద్దలు తుపాకుల వెంకటయ్య, టిడిపి నాయకులు తోట శ్రీనివాసులు, పలువురు జనసేన నాయకులు, కాపు పెద్దలు పాల్గొని ప్రసంగించారు.

## నేను, నా కుటుంబం, నా జనసైనికుడు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం నేను నా కుటుంబం నా జనసైనికుడు అనే నూతన కార్యక్రమాన్ని ముత్తుకూరు మండలంలోని పైనాపురం దెబ్బ మీద హరిజనవాడ నందు కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రేపు జరగబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతోపాటు అన్ని గ్రామపంచాయతీలో జనసైనికులు వాళ్ళ యొక్క వివరాల సేకరణ, గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకొని రేపు ఎన్నికల అనంతరం సమస్యలపై పరిష్కారం, నూతన కార్యచరణతో జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం లక్ష్యంగా కొనసాగుతుంది. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని పైనాపురం దెబ్బ మీద హరిజనవాడ చుట్టుపక్కల పవర్ ప్లాంట్ల కారణంగా పొల్యూషన్ తో అనారోగ్య సమస్యలు రావడంతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఉచితంగా వైద్యాన్ని అందించినటువంటి పరిస్థితి కూడా లేదు. ఈ చుట్టుపక్కల పవర్ ప్లాంట్లకు భూములు ఇచ్చిన రైతులకి కనీసం యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి పరిస్థితి కూడా కనిపించడం లేదు. రాబోయే రోజుల్లో జనసేన తెలుగుదేశం కలిసి ఉమ్మడి ప్రభుత్వంలో ఈ గ్రామపంచాయతీలో కూడా అభివృద్ధి చేస్తాం. ఈ కార్యక్రమంలో వీరమహిళ గుమినేని వాణి భవాని, శ్రీ హరి స్థానికులు మస్తాన్, రహీం, అశోక్, అక్బర్, గిరీష్, రహమాన్, తది తరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 08 ఫిబ్రవరి 2024







## పల్లె పథాన జనసేన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి తంబళ్లపల్లి





శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామం నందు మంగళవారం నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో జుజ్జూరు గ్రామ ప్రజలతో గాజు గ్లాసుతో చాయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రతి సామాన్య వ్యక్తికి, ఉదయం టీ గ్లాసుతోనే పలకరింపు మొదలవుతుంది. అలాగే టీ త్రాగడం వలన ప్రతి కార్మికుడు రెట్టింపు ఉత్సాహంతో పని చేసుకుంటారని, అలాగే జనసేన పార్టీ సింబల్ అయిన గాజు గ్లాసు ప్రజల్లోకి వెళ్ళేవిధంగా గాజు గ్లాసుతో చాయ్ కార్యక్రమం చేపట్టామని మరియు నందిగామ నియోజకవర్గంలోని ప్రజలు నిత్యం గ్రామంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. తమ దృష్టికి ప్రతి చోట అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. సాయంత్రం వీరులపాడు మండలంలో పల్లె పథాన జనసేన కార్యక్రమంలో భాగంగా బోడవాడ, జమ్మవరం, గోకరాజుపల్లి గ్రామాల్లో పర్యటించారు. జనసైనికులు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గ్రామస్తులు తమకి కనీస సౌకర్యాలు లేవంటూ రమాదేవి గారికి చెప్పుకొని వాపోయారన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు పార్టీ పెట్టి దశబ్ద కాలంగా ఎన్నో అటుపోట్లు తట్టుకొని ప్రజలకోసం నిలబడుతున్నారన్నారు. ప్రభుత్వ స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అద్వానంగా ఉన్నదని విద్యార్థుల తమ దృష్టికి తీసుకు వచ్చారని, కోడిగుడ్డులల్లో నురగ వస్తుందని చెప్పారు. పసి పిల్లలకు ఇస్తున్న ఆహారంలో కూడా ఈ ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుదని ఆగ్రహం వ్యక్తం చేసారు. సమస్యలు విన్న రమాదేవి బాధితులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపేవరకు మా ఈ పోరాటం ఆగదు అన్నారు. జనసేన కూటమి ప్రభుత్వాన్ని స్థాపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల అధ్యక్షులు బేతపూడి జయరాజు, పొన్నవరం వార్డ్ మెంబెర్ పసుపులేటి శ్రీనివాసరావు, కూడుపుగంటి రామారావు, సురా సత్యన్నారాయణ, పురంశెట్టి నాగేంద్ర మరియు వివిధ గ్రామాల జనసైనికులు, జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## యుద్ధానికి మేమూ సిద్ధమే



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో పేర్రాజుపేట కనకదుర్గమ్మ గుడి ప్రాంతంలో సిటీ జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో మన నివాసానికి ఇళ్ళు కావాలి మన కాకినాడలోనే అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ.. ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అని చెపుతూ సభలు పెడుతున్నారనీ తాముకూడా ఆయన చెప్పినదానికి సమాధానం చెపుతున్నామని మేము కూడా సిద్ధం అని తెలియచేస్తున్నామన్నారు. మీరు ఎందుకు సిద్ధంగా ఉన్నారు దేనికోసం సిద్ధంగా ఉన్నారు అని అడుగుతూ కాకినాడలోని ప్రజలకు ఇళ్ళు ఇస్తామంటూ సిటీకి దూరంగా వేరే గ్రామంలోకి తోలేస్తూ ఖాళీచేసినందుకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. కాకినాడ ప్రజలకు మీరు ఏంచేసారని సిద్ధంగా ఉన్నారన్నారు. ఇక్కడివాళ్ళందరికీ ఇక్కడ ఇళ్ళు ఇచ్చారనా లేక ఇక్కడే ఉపాధి కల్పించారనా సిద్ధంగా ఉన్నారని అడిగారు. ఈఊరి ప్రజలను ఈప్రాంతానికి దూరంచేస్తూ దూరంగా ఇళ్ళు అంటూ నగరబహిష్కరణ లాగా చేస్తున్న ఈ వై.సి.పి ప్రభుత్వ చర్యలని జనసేనపార్టీ తీవ్రంగా కండిస్తోందన్నారు. ఈనాడు కాకినాడలోని అన్ని వర్గాలూ మీరు పెంచిన ఆస్తిపన్నులకు, చెత్తపన్నుకు, కరెంటు చార్జీల పెంపుకి మిమ్మల్ని గద్దెదించేందుకు సిద్ధం అని అంటూ నినాదాలు చేసారు, ఈప్రాంతంలోనే వీళ్ళకి ఇళ్ళు ఇవ్వాలని నినందించారు. కాకీనాడలోనే ఇళ్ళు పొందే విధంగా వీరందరికీ జనసేనపార్టీ హామీ ఇస్తోందని తెలియచేసారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కాకినాడలోని ప్రతి పేదవాడికీ కాకినాడలోనే ఇల్లు ఇస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, పెద్దిరెడ్డి సత్యన్నారాయణ, కేర్లప్రసాద్, టేకు రాము, సుభాష్, ప్రతాప్ మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు జనం కోసం జనసేన మహాపాదయాత్ర





శతఘ్ని న్యూస్: రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగిన పాదయాత్రలో బత్తుల ప్రత్యూష దేవి, వందనాంబిక లకు చక్రద్వారబంధం గ్రామ ప్రజలు బ్రహ్మరధం పట్టారు. హారతులతో స్వాగతం పలికిన చక్రద్వారబంధం గ్రామ ఆడపడుచులు. రాజానగరం మండలం చక్రద్వారబంధం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి బత్తుల బలరామకృష్ణని గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలియజేస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ లను జనసేన పార్టీ వీరమహిళా సాధికార కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల ప్రత్యూష దేవి, వందనాంబిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కోరుకొండ మండలంలో బత్తుల సుడిగాలి పర్యటన





శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: కోరుకొండ మండలం, దోసకాయలపల్లి గ్రామంలో కీ|శే పిల్లల గోవింద్ ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. అనంతరం రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, దోసకాయలపల్లి గ్రామంలో ముత్యం దేవి ప్రసాద్ అమ్మ గారు ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి" పరామర్శించారు. రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, దోసకాయలపల్లి గ్రామంలో కీ.శే గొల్లకోటి శివ ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి".

రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, మధురుపూడి గ్రామంలో కీ.శే కుప్పల శ్రీను ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి" పరామర్శించారు. రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, మధురుపూడి గ్రామంలో మెర్ల వెంకటేష్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి" పరామర్శించారు. రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, వెస్ట్ గానుగూడెం గ్రామంలో వేముల పవన్ పరామర్శించిన కీ.శే వేముల సత్య వతి ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మహిళ సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి" పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, కోరుకొండ మండలం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.